జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 1 | జూన్ | 2025 ◆ పేజీలు : 5

## డెంగ్యూ నివారణపై ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సమీక్షా సమావేశం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య డెంగ్యూ వ్యాధిపై సమీక్షా సమావేశం జరిగింది. హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో వర్షాకాలం ప్రారంభంకావడం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు, గత సంవత్సరాల అనుభవాలు మరియు ప్రస్తుత ఏడాదిలో అమలు చేయాల్సిన ప్రణాళికలపై చర్చించారు.గత సంవత్సరం ఖమ్మం మున్సిపల్ పరిధిలో మొత్తం 69 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ముందస్తు అవగాహన కార్యక్రమాలు, ప్రజలలో చైతన్యం కలిగించడం, హాట్ స్పాట్ గా గుర్తించిన ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు

మిగతా 2 లో...




## పారదర్శకంగా...
# భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** భూ భారతి చట్టం క్రింద ప్రజల నుంచి వచ్చే భూసమస్యల దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి, బోనకల్ మండలాలను పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకొని గ్రామాలలో భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలోని మిగిలిన మండలాల వారిగా కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి మండలానికి తహసిల్దార్ అధ్యక్షతన ఒక బృందం, నాయబ్ తహసిల్దార్ అధ్యక్షతన మరో బృందం ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అన్నారు.ప్రతి మండలానికి రెండు బృందాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సుల నిర్వహణ సంబంధించి రిపోర్ట్ సమర్పించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి భూ సమస్య దరఖాస్తుకు సంబంధించి రసీదు అందించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో రెవెన్యూ సదస్సులు

మిగతా 2 లో...




## ఆదివాసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి మే31(ప్రజాజ్యోతి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని లో గల గురుకుల పాఠశాలలో ఆదివాసి కాంగ్రెస్ బునియాడి కార్యక్రమ సమ్మేళనాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అనేక ప్రముఖులు హాజరు కాగా, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లు హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలన ఏర్పడిన దగ్గర్నుంచి ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ,అందరినీ అభివృద్ధి దశలో తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని అన్నారు. ఆదివాసీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎప్పుడు చూసినా కాంగ్రెస్ హయాంలోనే వారి అభివృద్ధి నోచుకున్నారని, ఈనాడు కూడా కాంగ్రెస్ అండదండలు వారికి ఉంటాయని, ఆదివాసి జాతులకు అందరికీ అన్ని విధాల సహకరిస్తుందని, అందరూ అభివృద్ధి పనులు ముందుకి నడవాలని తెలిపారు. అనంతరం ఆదివాసీలు తమ కళాకృత్యాలతో డాన్స్ చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టులు తారుమారు పై డిప్యూటీ డిఎంహెచ్ఓ సీతారాం విచారణ

- నోటీసులు అందజేసి వివరణ ఇవ్వాలని కోరిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



**సత్తుపల్లి మే31(ప్రజాజ్యోతి):** ఈ నెల 19 వ తేదీన ఆల్ఫా స్కానింగ్ సెంటర్ కు గర్భిణీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట కు చెందిన ఆరు నెలల గర్భిణీ నందూరి అనూష రాగా, స్కానింగ్ నిర్వహించిన రేడియాలజీ డాక్టర్ బి రాకేష్ రిపోర్టులను తారుమారు చేసి నందూరి అనూష కు తొమ్మిది నెలల గర్భిణీ అయినా జ్యోతి రిపోర్టర్లు ను అనూష కు ఇవ్వ గా అదే విదంగా ప్రైవేట్ ఆస్పత్రి వైద్యురాలు మందులు ఇవ్వగా గర్భిణీ అనూష అస్వస్థత గురి అయ్యారు. స్కానింగ్ సెంటర్ వద్ద అనూష బంధువులు ఆందోళనకు దిగి డిప్యూటీ డిఎంహెచ్ఓ తలారి సీతారాం కు ఫిర్యాదు చేయగా శనివారం ఆయన విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా రేడియాలజీ

మిగతా 2 లో...

### బిఎఎస్ ఎఫ్ ఉత్పాదనలు
## వాలెక్సియో మిబెల్యా విడుదల




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** బిఎఎస్ ఎఫ్ ఇండియా తన ఆధునిక విశ్వ పంట రక్షణ పరిష్కారాల్లో రెండు రకాలు అయిన వాలెక్సియో కీటకనాకనిని మరియు మిబెల్యా శిలీంద్ర నాశినిని విడుదల చేశారు., భారతదేశంలో అత్యంత ముఖ్య ఆహార పంట అయిన వరి పంటకు ఇవి సేవలందిస్తాయి. ఈ రెండు వినూత్న పరిష్కారాలను ప్రవేశపెట్టడం భారతదేశపు జాతీయ ఆహార భద్రత ఎజెండాకు సహాయపడుతుంది. వరి పంటకు తీవ్ర నష్టం కలిగించే కీటకాలైన దోమ పోటును అదుపుచేయడం మరియు పొడ తెగులు లాంటి తెగుళ్ళను నియంత్రించడం ద్వారా వరి రైతులు తమ పంట దిగుబడులను పెంచుకోవడానికి ఈ పరిష్కారాలు

మిగతా 2 లో...

## డెంగ్యూ నివారణపై ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సమీక్షా సమావేశం

(మొదటి పేజీ తరువాయి...)

తీసుకోవడం వంటి వివిధ చర్యల ఫలితంగా గత సంవత్సరం కేసుల సంఖ్య ఒక ముందు సంవత్సరంతో పోల్చితే గణనీయంగా తగ్గినట్లు అధికారులు తెలిపారు.ఈ సంవత్సరంలో కూడా గత అనుభవాల ఆధారంగా మరింత మెరుగైన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు.ముఖ్యంగాగత సంవత్సరం కేసులు నమోదైన డివిజన్లను "హాట్ స్పాట్లు"గా గుర్తించి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి.ఆయా ప్రాంతాలలో సకాలంలో క్రిమి సంహారక పిచికారి, ఫాగింగ్, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ ఉపయోగించడం ఇలాంటివి నిర్వహించాలి.డి–వాటరింగ్, యాంటీ లార్వా చర్యలు తీసుకోవాలి.ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను డెంగ్యూ పై అప్రమత్తం చేయాలి.డ్రైనేజీలను శుభ్రపరచడం, నీరు నిల్వలేకుండా చూడడం వంటి పర్యావరణ శుభ్రత చర్యలు చేపట్టాలి.డెంగ్యూ నివారణ కేవలం ఆరోగ్యశాఖ బాధ్యతే కాక, ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో అవగాహన పెంచుతూ, ప్రతిచోటా పారిశుద్ధ్యం కల్పించగలిగితే మాత్రమే డెంగ్యూ వ్యాప్తిని అడ్డుకోవచ్చు. అంతేకాకుండా, గత ఏడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకుని తక్షణం కార్యాచరణ ప్రణాళిక (Action Plan) రూపొందించి తనకు సమర్పించాలంటూ సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

## రిపోర్టులు తారుమారు పై డిప్యూటీ డిఎంహెచ్ఓ సీతారాం విచారణ

(మొదటి పేజీ తరువాయి...)

సెంటర్ ను పరిశీలించి, రేడియాలజీ డాక్టర్ బి రాకేష్ ను వివరాలు అడిగి, పేషెంట్ పూర్తి పేరు అడ్రస్ సెల్ నెంబర్ నమోదు చేయ కుండా రిపోర్టులు ఎలా ఇస్తున్నారని,రిపోర్టు పై ప్రిఫర్ చేసిన డాక్టర్ పేరు మెన్షన్ చేయకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని, కనీస వివరాలు లేకుండా త్వరగా రిపోర్టు తయారు చేయడం సరికాదని హెచ్చరించారు.వెంటనే సాఫ్ట్వేర్ ని చేంజ్ చేసి పేషెంట్ పూర్తి వివరాలు అడ్రస్ సెల్ నెంబర్ ప్రిఫర్ చేసిన డాక్టర్ పేరు నమోదు అయ్యేలా రిపోర్టు ను తయారు చేయా లని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని. స్కానింగ్ సెంటర్లో ధరల పట్టిక లేకపోవటం పై ఆయన మండి పడ్డారు. తక్షణమే ధరల పట్టిక ఏర్పాటు చేయాలని స్కానింగ్ కు వచ్చిన పేషంట్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, మీ పద్ధతి మార్చుకోకుంటే స్కానింగ్ సెంటర్లో సీజ్ చేసి చట్ట పరమైన చర్యలు తీసు కుంటామని ఆయన తెలిపారు. స్కానింగ్ రిపోర్టులను పరిశీలించి వివరణ అడిగి తెలుసుకుని స్కానింగ్ రిపోర్టులను వెంట తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ, ప్రైవేట్ ఆస్పత్రి స్కానింగ్ సెంటర్ ను సందర్శించి వారి వద్ద నుంచి వివరాలు అడిగి తెలుసుకుని స్కానింగ్ సెంటర్ లో రిపోర్టులను పరిశీలించడం జరిగిందని, రెండు రోజుల్లో రిపోర్టులు ఇచ్చే ప్రక్రియను పూర్తిగా మార్చుకోవాలని ఆదేశాలు జారీ చేశామని, ఆస్పత్రి నిర్వాహకులకు స్కానింగ్ సెంటర్ డాక్టర్ కి నోటీసులు అందజేశామని పూర్తి నివేదిక జిల్లా అధికారులకు అందజేస్తామని తెలిపారు.

## పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించాలని అవసరమైన మేర హెల్ప్ డెస్క్, దరఖాస్తులు స్వీక రించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.ఆర్.ఎస్.ఆర్, పి.ఓ.టి, భూ సేకరణ కేసులు, సరిహద్దు వివాదాలు, పార్ట్ బీ కేసులు, అసైన్మెంట్ భూములకు సంబంధించిన వివాదాలు సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. జూన్ 1 నాటికి ప్రతి మండలంలో అవసరమైన మేర దరఖాస్తులను ప్రింట్ తీసి పెట్టుకోవాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తును తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలు స్పష్టంగా తెలియజేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.భూ సమస్యల పరిష్కారం సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం, నిబంధనల మేరకు పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఏడీసీ ఎం. రాజేశ్వరి, రెవెన్యూ డివిజన్ అధికారులు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతనకల్లులో టిసిసి నియోజకవర్గం సమావేశం..



**తల్లాడ, మే 31 (ప్రజాజ్యోతి న్యూస్):** తల్లాడ.మండలం నూతనకల్లు గ్రామంలో పాస్టర్ ఇనపనూరి సాల్మన్ రాజు మందిరములో తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ సత్తుపల్లి నియోజకవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిషప్ సుదర్శన్ టీ సీ సీ వ్యవస్థాపకులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు జయపాల్, రాష్ట్ర నాయకులు నిరీక్షణ రావు, సత్తుపల్లి నియోజవర్గ అధ్యక్షురాలు కరణమ్మ, జిల్లా ప్రసార కార్యకర్త బ్రదర్. ఇశ్రాయేలు , తల్లాడ మండల అధ్యక్షుడు బాబు, ఆనందరావు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు...



**బోనకల్,మే31,(ప్రజాజ్యోతి):** మండలంలోని రావినూతల గ్రామంలో కొంతమంది వ్యవసాయ భూమి సమీపంలో పేకాట ఆడుతున్నారాన్న విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న సిబ్బందితో కలిసి శనివారం సాయంత్రం దాడులు నిర్వహించారు.దాడిలో పేకాట ఆడుతున్న 7మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.3100/– నగదు,పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ మేరకు ఎస్సై వెంకన్న మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విత్తన సీజన్ ప్రారంభం.. తస్మత్ జాగ్రత్త

- మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు. వాణి



**పాలేరు మే 31 ప్రజాజ్యోతి:** మండలంలో విత్తన సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు. వాణి సూచించారు. ప్రతి ఏడాది వర్షాకాలం మొదలయ్యే సమయంలో రైతులు ఖరీఫ్ పంట సాగు సిద్ధమవుతారు. అయితే ఈ సమయంలో కల్తీ విత్తనాలు ముప్పు పెరిగే అవకాశం ఉందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారికంగా గుర్తింపు పొందిన విత్తన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని వీటి పై కంపెనీ పేరు, బ్యాచ్ నెంబరు, తయారు తేదీ, గడుపు తేదీ వంటి వివరాలను పరిశీలించిన మాత్రమే కొనాలని తెలిపారు .నకిలీ విత్తనాలను వాడితే మొక్కలు రాకపోవడం చారలు పడటం దిగుబడి తగ్గిపోవటం వంటి సమస్యలు ఏర్ప డతాయని ఆమె హెచ్చరిస్తున్నారు. విత్తన ఎంపికలో అలసత్వం వల్ల రైతులు పెట్టుబడిన కోల్పోయే ప్రమాదం ఉంది. కనుక తక్కువ ధరకు లభిస్తున్న పేరు పొందిన విత్తనాలు కొనుగోలు చేయరాదు ఎటువంటి అనుమానం వచ్చిన వెంటనే స్థానిక గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని ఆమె కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా మండలంలో వివిధ గ్రామాలలోరైతుల అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. విత్తనాలు సీజన్లో రైతులు సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడిని సాధించగలరని సూచించారు.

## ఘనంగా తాతా మధుసూదన్ జన్మదిన వేడుక



**తిరుమలాయపాలెం మే 31, ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ జన్మదినం సందర్భంగా శనివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకల సందర్భం గా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి సంబరాలను జరిపారు. ఈ సందర్భంగా నాయకులు తాతా మధుసూదన్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన పార్టీకి అందిస్తున్న సేవలు, నాయకత్వాన్ని కొనియాడారు. మధుసూదన్ జిల్లా అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న విధానం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న , గిరిజన మండల నాయకులు బోడ మంచా నాయక్, మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ చందు, చామకూరి రాజు, పోట్ల జగదీష్, కొప్పుల శ్రీనివాస్, ధారావత్ శంకర్, బాలకృష్ణ గౌడ్, గంట కృష్ణ, బొల్లి కొండ రమేష్, సంబర బోయిన పవన్, షేక్ సలీం, మల్లారపు శ్రీధర్, బానోత్ రవి, చిర్ర కృష్ణ, శ్రీకాంత్, గుగులోత్ రాంబాబు, బోడ జగదీష్, తనయి ప్రకాష్, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

## బిఎఎస్ ఎఫ్ ఉత్పాదనలు వాలెక్సియో మిబెల్యా విడుదల

(మొదటి పేజీ తరువాయి...)

సహాయపడతాయని తెలిపారు. వార్షిక పంట ఉత్పత్తి 100 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా ఉండటంతో, ప్రపంచంలో వరి పండించే దేశాల్లో భారతదేశం రెండవ స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా వరి ట్రేడ్ లో 40 శాతానికి దోహద పడుతోంది. వాతావరణ మార్పు ప్రభావం భారతదేశంలో వరి రైతులను బాగా ప్రభావితం చేసింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల కరవు, తెగుళ్ళు, దోమపోటు విస్తరణవల్లదిగుబడులు అల్పంగా,నాణ్యత తక్కువగా ఉంటాయని మార్కో గ్రోజ్ దనోవిక్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గ్లోబల్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ అండ్ సస్టైనబిలిటీ, బిఎఎస్ ఎఫ్ అగ్రికల్చరల్ సొల్యూషన్స్ అన్నారు.సైమన్ బర్గ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బిఎఎస్ ఎఫ్. అగ్రికల్చరల్ సొల్యూషన్స్ ఆసియా–పసిఫిక్ మాట్లాడుతూ 'వాలెక్సియో అనేది బిఎఎస్ ఎఫ్ యొక్క ఆధునిక కీట కనాశిని ఆసియా పసిఫిక్ లోని వరి రైతులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలోని వరిపంట వ్యవస్థకు మా దీర్ఘకాలిక నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తోంది, మేము దీనిని మొట్టమొదటగా భారతదేశంలో ప్రారంభి స్తున్నందుకు చాలా ఉత్సాహంగా ఉన్నాము వరి రైతులకు వాళ్ళ పొలాల్లో కీటకాలను అదుపు చేసేందుకు సహాయపడే కొత్త కెమిస్ట్రీ అవసరమనే విషయం మేము తెలుసుకున్నాము. కాబట్టి మొట్టమొదటగా భారతదేశంలో ప్రారంభించాము' అన్నారు.'క్రియాశీల పదార్థంలో మార్కెట్ ప్రమాణాలకు తెలిసిన క్రాస్ రెసిస్టెన్స్ లేదు నాలుగు రకాల వరి దోమ పోట్ల యొక్క జీవిత దశ లన్నిటిపై అద్భుతమైన పనితీరు చూపిస్తుంది మరియు అవశేషాలను సుదీర్ఘ కాలంనియంత్రిస్తుందన్నారు.మొక్కకు సర్వోత్తమ ఆరోగ్య ప్రయోజనాలు కల్పించడం ద్వారా వరి మొక్కలను వాలెక్సియో బలపరుస్తుందని కూడా నిర్వ హించబడిన అధ్యయనాలు ప్రదర్శించాయి వాలెక్సియోనితో శుద్ధి చేసిన వరి ప్లాట్ లు బలమైన కాండాన్ని దట్టమైన గుబురు, అధిక వేరు వ్యవస్థ మరియు వెడల్పాటి జెండా ఆకులను చూపించాయని దీనివల్ల ఎక్కువ మొక్కలు రక్షించబడి రైతులకు అధిక దిగుబడులు అందిస్తాయని తెలిపారు.వర్షాకాలం సమీపిస్తుండటంతో,వరి రైతులకు అధిక సెలెక్టివిటీ మరియు అధిక ప్రభావంతో పంటలో తెగుళ్ళను అదుపు చేసే ఆధునిక కెమిస్ట్రీ కూడా అవసరమవుతోంది. బిఎఎస్ ఎఫ్ వారి ఆధునిక శిలీంధ్రనాశిని క్రియాశీల పదార్థ రెవిసోల్ తో పాటు దాని యొక్క ఇతర పేటెంటెడ్ క్రియాశీల పదార్థం జెమియం"తో మిబెల్యా శక్తివంతమైంది. వరి రైతులకు ఇప్పుడు ద్వివిధ కార్యాచరణ గల ఆధునిక కెమిస్ట్రీ ఉంది, అది వేగంగా చర్య చూపిస్తుంది, లోతుగా రక్షిస్తుంది మరియు వరిలో పొడ తెగులును మరియుమొడికి కంకులను సుదీర్ఘ కాలం పాటు నియంత్రిస్తుందని ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీపీ. జూకూరి గోపాలరావు



**పాలేరు మే 31 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు మంత్రి ఆదేశాలనుసారం కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూచనతో మాజీ ఎంపీపీ శ్రీ జూకూరి గోపాల రావు పంచాయతీ కార్యదర్శి సుస్మిత ఇందిరమ్మ ఇళ్ల హౌసింగ్ ఏఈ తో కలిపి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశా రు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ తిప్ప ని సరోజన, గ్రామ సీనియ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క ఇంద్రసేనా రెడ్డి, గ్రామ అధ్యక్షులు షేక్ హుస్సేన్, చాట్ల పరుశురాం కందునూరు ఏడుకొండలు ,పెద్ద వీటి శ్రీనివాస్ రెడ్డి వా సంశెట్టి మోహన్ రావు, కుంచాల గోవర్ధన్, సీరం శెట్టి శ్రీనివాస్, సంద్ర ఉపేందర్ ,సంద్ర పుల్లయ్య కందునూరి లక్ష్మీనారాయణ, ఈర్ల నరేష్ లక్ష్మారెడ్డి కందు నూరి మల్లేష్ రావు, దాసరి రాములు, శంకర్ కొండల్ రావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శీనన్న అభిమానులు లబ్దిదారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డు అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకుఎనలేని సేవలందించారని పోలీస్ కమీషనర్ కొనియాడారు.విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఉద్యోగ విరమణ పొందిన ఎ.రామ కృష్ణ రెడ్డి ఏ ఎస్ ఐ మధిర రూరల్ పీ ఎస్ డి. గోపాల్ రావు ఏఎస్ఐ ఎర్రుపాలెం పిఎస్.జే. రమేష్ఏ ఆర్ ఎస్ ఐ కే. వేంకటేశ్వర్లు (హోంగార్డు)ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్ ప్రసాద్ రావు, ఎ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంక టేశ్వర్లు, హోంగార్డు ఉపాధ్యక్షులు E వెంకటేశ్వర్లు , ట్రెజరర్ నీరజ, జాయిం ట్ సెక్రెటరీ డి రామకృష్ణ, సిహెచ్ నాగరాజు ,డి. రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నటరాజ నృత్య నికేతన్ 49 వసంతాల పూర్తి

- నాట్య గురువులు సంధిరెడ్డి మాధవరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జై శ్రీరామ్ నటరాజ నృత్య నికేతన్ ఆధ్వర్యంలో సందిరెడ్డి.మాధవరావు నాట్య గురువులు ఆధ్వర్యంలో 49 వసంతోత్సవం ముగించుకొని 50వ వసంతోత్సవంలోఅడుగుపెడుతున్న సందర్భంగా కొంతమంది నృత్య కళాకారులను వరల్డ్ బుక్ అఫ్ సెలెక్ట్ చేసుకోవడం జరిగింది . దానిలో భాగంగా నిన్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో నృత్య ప్రదర్శన నిర్వహించడం జరిగింది . దీనికి ముఖ్య అతిధులు వాసవి దేవస్థాన అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వర్ రావు 15 డివిజన్ కార్పొరేటర్ రావురి కరుణ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది .వీరి సమక్షంలో సెలెక్ట్ అయినటువంటి నైనకంటి.జై శ్రీ ఎన్.హర్షిత,కే.కీర్తన,సిహెచ్ .షణ్ముఖి,కే.చిన్మయి సెలెక్ట్ అవ్వడం జరిగింది ఈ ఐదుగురు నటరాజ నృత్య నికేతన్ ఆధ్వర్యంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ దాంట్లో ఈ ఐదుగురిని సెలెక్ట్ చేసుకోవటం జరిగింది.

## సహకార సంఘం నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఏలూరి ఆనందరావు



**తిరుమలాయపాలెం, మే 31, ప్రజా జ్యోతి:** తిరుమలాయపాలెం సహకార సంఘం కార్యదర్శి మందపాటి శ్రీనివాస్ రెడ్డి బదిలీపై ఖమ్మం జిల్లా వేంసూర్ మండలం మర్లపాడు సహకార సంఘం కార్యదర్శిగా బదిలీ కాగా అదే శాఖలో సీనియర్ కార్యదర్శిగా పనిచేస్తున్న ఏలూరి ఆనందరావు కి తిరుమలాయపాలెం సహకార సంఘం కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. తిరుమలయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ ఆయనను ఘనంగా శాలవాతో సత్కరించారు. సుమారు ఐదు సంవత్సరాలపాటు తిరుమలాయపాలెం సొసైటీ కార్యదర్శిగా పనిచేసిన మందపాటి శ్రీనివాసరెడ్డిని శాలవాతో సత్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న తిరుమలాయపాలెం సహకార సంఘం సొసైటీని కార్యదర్శి మందపాటి శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన అన్నారు. నా పదవి బాధ్యతలు చేపట్టేటప్పటికీ కేవలం 45 లక్షల నికర లాభంతో ఉన్న తిరుమలాయ పాలెం సహకార సంఘాన్ని సుమారు కోటి యాభై ఆరు లక్షల నికర లాభం చూపించారని ఆయన తెలిపారు. తిరుమలాయపాలెం సహకార సంఘం పరపతి ఆధ్వర్యంలో ఎరువుల గోడం ఆఫీస్ ను 65 లక్షల వ్యయంతో నిర్మించారని పిండిప్రోలు సహకార సంఘం ఎరువుల గోడం షాపింగ్ కాంప్లెక్స్ ను సుమారు 45 లక్షల వ్యయంతో నిర్మించి జల్లేపల్లి సహకార సంఘం గోడం శిథిలావస్థకు చేరడంతో దాన్ని మరమ్మతులు చేయించారని ఆయన తెలిపారు. తిరుమలాయపాలెం సహకార సంఘం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఆయన బదిలీపై వెళ్లడం బాధాకరమైన విధి నిర్వహణలో బదిలీలు సహజమే కనుక ఆయన వెళ్లిన వేంసూర్ మర్లపాడు సహకార సంఘాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఆయనను సత్కరించిన వారిలో మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామ్ రెడ్డి, వైస్ చైర్మన్ చామకూరి రాజు, డైరెక్టర్లు కమ్మ కోమటీ నాగేశ్వరావు, ఎడ్లపల్లి నవీన్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ సౌజన్య,సూపర్ వైజర్ భరత్, బీరోలు సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ,సీనియర్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిబ్బంది ఏలూరి ఆనందరావు, ఉండేటి దాసయ్య, బి రమేష్, ఈ. సైదులు, ఆర్ బేబీ, జె సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రియల్ ఎస్టేట్ యజమానులు



**తల్లాడ, మే 31 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చిన్న తిరుపతిగా పేరు గాంచిన ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తల్లాడ రియల్ ఎస్టేట్ యజమానులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ యజమానులు వెంకట్, పొన్నం కృష్ణయ్య, బోనాసి శ్రీనివాసరావు, జర్నలిస్టులు దేవబత్తిని సీతారాములు, గొడ్ల బాబురావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వ హించారు. ఏరువాక ప్రారంభం కానున్న నేపథ్యంలో వ్యాపార పరంగా ప్రజలందరూ అభివృద్ధి చెందాలని స్వామివారికి పూజల చేశారని వారు తెలిపారు.

## ధూమపానం పై అవగాహన సదస్సు నల్లగట్ల విజయ్




**సత్తుపల్లి మే31(ప్రజా జ్యోతి) :** పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ధూమపాన సేవించే వారికి న్యాయ విజ్ఞాన సదస్సు ను పట్టణంలోని ఆటో డ్రైవర్లకు న్యాయవాది నల్లగట్ల విజయకుమార్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు సేవించడం వలన ఎన్ని నష్టాలు ఉన్నాయి,దీనివలన కుటుంబాలు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, పొగాకు వలన నష్టాలను క్షుణ్ణంగా వివరించారు. ఏదైనా ఒక పని చేసే ముందు ఒక రెండు నిమిషాలు ఆలో చించి, దీనిలో మంచి ఏముంది, చెడు ఏముంది తెలుసుకొని నిర్ణయం తీసు కోవడం ఎంతో మంచిది అన్నారు. మంచిని 10 మందికి పంచి వారి జీవితా లను కాపాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, కోర్టు సిబ్బంది కాంతారావులు ఉన్నారు.

## రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లును తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం అదనపు కలెక్టర్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎం.ఎల్.ఎస్. పాయింట్ల నుంచి రేషన్ షాపులకు, విద్యా సంస్థలకు, అంగన్వాడి కేంద్రాలకు, గురుకులాలకు సకాలంలో బియ్యం సరఫరా పూర్తి చేయాలని, రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మదన్ లాల్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు సైదులు నాయక్




**తల్లాడ, మే 31 ( ప్రజా జ్యోతి ):** వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్ లాల్ నాలుగు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, కొనిజర్ల మండలం ఉప్పలచెలక గ్రామం మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ శనివారం ఈర్లపూడిలోని మదన్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో పంగిడి మాజీ సర్పంచ్ మంగీలాల్, నాయకులు సుందర్ లాల్, మంగ్యా నాయక్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# నిరుపేద విద్యార్థిని కి ఆర్థిక చేయూత అందించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ పరిధి లోని లెప్రసి కాలనీ కి చెందిన జుంజుపల్లి.సుందర్ రావు, శారదమ్మ ల కుమార్తె జుంజుపల్లి.పావని మంగలయాతన్ యూనివర్సిటీ పరిధిలోని ఎంవర్సిటీ కాలేజ్ హైదరాబాద్ నందు పారా మెడికల్ కోర్సు అభ్యర్థిస్తూ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని,తనకు చదువుకొని ప్రయోజకురాలు కావాలని ఆశగా ఉందని, కానీ అందుకు తగినటువంటి ఆర్థిక పరిస్థితి బాగోలేక తీవ్ర మనోవేదన కు గురై ఆదుకోవాలని దాతల సహకారం కావాలని వేడుకోగా,తన చదువు కై ఏ ఆటంకం కలగకుంట నాయందు దయ ఉంచి పెద్ద మనసు చేసుకొని దాతల సహాయం అందించాలని కోరగా తక్షణమే స్పందించి తన చదువు కొరకు నేనున్న అంటూ తన వంతు సహాయంగా నిరుపేద విద్యార్థినికి 10.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకొనుటకు తన సహకారం, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్నచారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,రాము,టీచర్ వెంకటరమణ, జీవా,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ముగిసిన ప్రతిష్ట మహోత్సవం



**నేలకొండపల్లి, మే 31 ప్రజా జ్యోతి :** మండలం లోని రాయగూడెం గ్రామంలో నాభిశిల బొడ్రాయి పున ప్రతిష్టమహోత్సవం అత్యంత వైభవంగా ముగిసింది. గత నెల 29, 30, 31తేది లలో ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శనివారం ముగింపు సందర్భంగా బొడ్రాయి కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల వద్ద హోమం ను నిర్వహించారు. ప్రతిష్టను తిలకించేందుకు బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీరెహమాన్, మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పతానాపు నాగయ్య,గ్రామ పెద్దలు బోయిన వేణు,నంబూరి సత్యనారాయణ, తీగ రమణయ్య, బోయిన నరసింహారావు, వెన్నబోయిన శ్రీను, దేగల రోశయ్య, బోయిన బలరాం, నంబూరు నరేష్, గొడుగు చంద్రయ్య, తీగ వెంకట్రామయ్య, లక్క నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అహల్య బయి హూల్కర్ కి ఘన నివాళులు అర్పించిన తాళ్లూరి మౌనిక

**బోనకల్,మే31, (ప్రజాజ్యోతి)** :హిందూ మత కార్యకలాపాలు,ధార్మిక కార్య క్రమాలు నిర్వహిస్తూ రాజమాతగా పేరు ప్రఖ్యాతలు గావించిన మాల్యా రాజపురానీ అహల్య బయి హూల్కర్ జయంతి సందర్భంగా వారికి భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ ఘన నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మందపల్లి మోహన్ రావు,ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరు సురేష్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి జంపాల రవి,యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురాం,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరిడు పరశురాముడు, మండల్ నాయకులు మరిది రామారావు,సైదేశ్వర రావు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# అధ్వానంగా జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాట్లు

- సౌకర్యాలు లేక భక్తులు తీవ్ర ఇక్కట్లు ..
- పార్కింగ్ స్థలం, స్థానాల గదులు, భోజన వసతి పక్కపక్కనే ఉండటంతో ఈగలు, బొద్దింకలు స్వైర విహారం..
- పట్టించుకోని దేవాలయ అధికారులు..





**తల్లాడ,ఎర్రుపాలెం మే 31 ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ చిన్న తిరుపతిగా పేరుగాంచిన ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. నిత్యం ఈ దేవాలయానికి ప్రతి శనివారం వేల సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. కానీ భక్తులకు సరైన వస్తువులు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. దేవాలయ ముఖద్వారంలో స్థానాల గదులు పక్కనే ఉండటంతోపాటు వాహన పూజల సౌకర్యం కూడా పక్కనే ఉండటం ఇబ్బందిగా మారింది. వీటితోపాటు వాహనాలు పార్కింగ్ స్థలం కూడా పక్కనే ఉండటంతో ప్రజలు భక్తులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. స్థానాల గదులు పక్కనే భక్తులు భోజనాలు, ఫలహారాలు ఆరగించేందుకు ఏర్పాటుచేసిన మండపాల్లో ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. రానున్నది వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు సంభవించే అవకాశం మెండుగా ఉంది. అదేవిధంగా మరలా రాష్ట్రంలో కరోనా కేసులు మొదలు కావడంతో ఈ దోమలు స్వైర విహారం చేయడం వల్ల కరోనా ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. ఆలయం చుట్టూ రహదారుల వెంట చెత్తాచెదారంతోపాటు మురికి నీరు దర్శనమిస్తున్నాయి. మహిళా భక్తులు అక్కడ స్థానాలు, దుస్తులు మార్చుకునేందుకు అరకొర గదులు ఉండటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు వేలాది సంఖ్యలో వస్తున్నప్పటికీ సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం అధికారులు, దేవాలయ అధికారులు పట్టించుకోవటం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. స్నాన ఘట్టాలను దేవాలయం ముందు కాకుండా వేరే ప్రదేశంలోకి మార్చాలని వాహనాల పూజలు కూడా గుడి ముందే అవ్వడంతో ప్రజలు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పార్కింగ్ స్థలం సరిగా లేకపోవడంతో వాహన చోధకులు తమ ఇష్టానుసారంగా వాహనాలను పెడుతున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు వాటిని పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దేవాలయానికి లక్షలాది రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ ప్రజల సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పట్టించుకోవడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



**నేలకొండపల్లి, మే 31 ప్రజా జ్యోతి:** మండలం లోని చెరువుమాధారం గ్రామంలో విద్యుత్ షాక్తో పాడి గేదె మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. బాధిత రైతు కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నెలకుర్తి శేఖర్రెడ్డి అనే రైతు కు చెందిన పాడి గేదె రోజు మాదిరిగానే పొలాల వైపు శనివారం మేతకు తీసుకెళ్లారు. పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు చెందిన వైర్ ప్రమాదవశాత్తు పాడి గేదె కు తలగటంతో గేదె అక్కడిక్కడే మృతి చెందింది. గేదె దాదాపు రూ.70వేల కు పైగా ఉంటుందని బాధిత రైతు పేర్కొన్నారు. ప్రభుత్వం విచారించి న్యాయం చేయాలని రైతు కోరారు.

# కరాటే లో ఉచిత శిక్షణ అభినందనీయం సీఐ కిరణ్

**సత్తుపల్లి మే31(ప్రజాజ్యోతి)** స్థానిక లైన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో కరాటే నేషనల్ రేఫరీగా పిచ్చయ్య ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కరాటే లో ఉచితంగా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సత్తుపల్లి పట్టణ సీఐ కిరణ్ కుమార్ అన్నారు.గత నెల రోజులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉచిత వేసవి కరాటే శిక్షణ జరిగింది. శనివారం శిక్షణ ముగింపు సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలకు కరాటే బెల్టులు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని అనంతరం మాట్లాడుతూఅనేక రంగాలు వ్యాపారాత్మకంగా మారిన నేపథ్యంలో కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య వేసవిలో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు బానిస కాకుండా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని అన్నారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమయపాలన, క్రమశిక్షణ, అంకితభావం గల పిచ్చయ్య ఈ ప్రాంతంలో వందల మందికి కరాటే లో శిక్షణ ఇవ్వడం అభినందనీయ మన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు దేశ విదేశాలలో ప్రతిభ కనబరిచి సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలు పెంచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు పిచ్చియను ఘనంగా సత్కరించారు.



# ఘనంగా డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకలు

- పేదలకు విశిష్ట సేవలు అందించాలి..
- ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ..



**తల్లాడ(వైరా), మే 31 (ప్రజా జ్యోతి ):** పేదలకు నిరుపేదలకు విశిష్ట సేవలు అందించాలనిఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు. . స్థానిక దత్త సాయి కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసి మురళీకృష్ణ మాట్లాడుతూ నిరుపేదలకు సేవలు అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యంగా పెట్టుకుందని తద్వారా ఎంతో మంది దారిద్య దిగున ఉన్న ప్రజలు లయన్స్ సేవలు పొందుతున్నారని అన్నారు ప్రతి ఒక్కరు తన సంపాదనలో కొంత మొత్తాన్ని పేదలకు సేవ చేసేందుకు ఉపయోగించాలి అన్నారు నిరుపేదలకు వృద్ధులకు లయన్స్ క్లబ్ విశిష్ట సేవలు అందిస్తుందని కంటి ఆసుపత్రి ద్వారా అనేకమందికి నిరుపేదలకు రాయితీతో కూడిన ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం ఖమ్మం గురుదక్షిణ ఫౌండేషన్ కు చెందిన దావ శ్రావణి చెరుకుపల్లి కల్పన ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లను వైరాకు చెందిన నాయి బ్రాహ్మణుడు శ్రీకాకుళం శ్రీనివాస్ కు రూ 5000 ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా వారికి అందించారు. అనంతరం డాక్టర్ కాపా చంద్రకళ పుట్టిన రోజు వేడుకలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి సభ్యులందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు జోన్ చైర్మన్ ఎలెక్ట్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు మాదినేని సునీత వై బుచ్చి రామారావు నూకల ప్రసాదరావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ సభ్యులు ఏపూరి రాజారావు చెరుకూరి శ్రీనివాస్ రావు కట్ల సురేష్ మిట్టపల్లి సత్యంబాబు పాల్గొన్నారు.

# ముగిసిన మహిళ మత్స్యకారుల శిక్షణ తరగతులు





**పాలేరు మే 31 ప్రజా జ్యోతి** మత్స్య పరిశోధన స్థానం పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కార మహిళలకు జరుగుతున్న విలువ ఆధారిత మత్స్య ఉత్పత్తులు, చేప మరియు రొయ్యల పచ్చడి తయారీ విధానము అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు విజయవం తంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ టి. నీరజ ఈసందర్భంగా ఈ చేపల విలువ ఆధారిత ఉత్పత్తులకు ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా డిమాండ్ ఉందని కావున మన తెలంగాణ మత్స్య కార మహిళలందరూ ఇక్కడ నేర్చుకున్న ప్రతి ఒక్క అంశాన్ని ఆచరణలో పెట్టి ఈ రంగంలో వ్యాపార మహిళలుగా ముందుకు సాగాలని కోరారు. అదేవి ధంగా చేపలు మరియు రొయ్యల పచ్చళ్ళ తయారీలో ఉపయోగించే వివిధ రకాల ముడి పదార్థాలను గురించి వివరిస్తూ క్షేత్రస్థాయిలో మత్స్యకార మహిళల చేత నెల్లూరు చేపల పులుసు మరియు చేపల ఫ్రై మొదలగు విలువ ఆధారిత ఉత్పత్తులను వారి స్వహస్తాలతో తయారు చేయించి చూపారు. డాక్టర్ ఎం. శ్యాంప్రసాద్, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, ఖమ్మం జిల్లా గారు మాట్లాడుతూ ఈ బ్యాచ్ తో కలిపి దాదాపుగా 4000 మంది మత్స్యకారులు మరియు మత్స్యకార మహిళలకు మా మత్స్య పరిశోధన స్థానంలో వివిధ అంశాలపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరిగింది. మీరందరూ ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశాన్ని మీతో పాటు మీ బంధువులకు, మీ శ్రేయోభిలాషులకు మరియు మీ చుట్టుపక్కల వారికి ఈ చేపలు మరియు రొయ్యల యొక్క విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి తెలియపరచి వాళ్లను కూడా ఇలాంటి రంగంలో ముందుకు వచ్చేలా సహాయపడాలని కోరారు. ఇలాంటి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారుచేసి మీరు కూడా మీ భవిష్యత్తులో ముందుకెళ్లాలని తెలియజేశారు. బి. రవీందర్, మత్స్య శాస్త్రవేత్త మత్స్య పరిశోధన స్థానం పాలేరులో గల చేపల విత్తన ఉత్పత్తి కేంద్రం, సమీకృత కోళ్ళ – చేపల పెంపకం, బయోఫ్లాక్ టెక్నాలజీ, వరి మరియు చేపల పెంపకం, ఆక్వాఫోనిక్స్ మరియు రంగు చేపల ఉత్పత్తి గురించి తెలంగాణ మత్స్యకార మహిళలకు క్షేత్రస్థాయిలో క్లుప్తంగా వివరించారు. చివరిగా ప్రశంస పత్రాలను తెలంగాణ మత్స్యకార మహిళలకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఖమ్మం సూర్యాపేట నిజాంబా ద్ జగిత్యాల హైదరాబాద్ వికారాబాద్ జిల్లాల నుంచి మహిళ మత్స్యకారులు సుమారు 30 మంది శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- **కూసుమంచి ఎస్.ఐ. నాగరాజు**



**పాలేరు మే 31 ప్రజా జ్యోతి** రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కూసుమం చి మండల ఎస్.ఐ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ అమాయక రైతులను ద్వేయంగా కొందరు పెర్టిలైజర్స్ వ్యాపారులు నకిలీ విత్తనాలను అమ్ముతుండటంతో సరియైన దిగబ డి రాక రైతులు నష్టపోతున్నారని అటువంటి పెటిలైజర్ వ్యాపారులపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన తెలిపారు దుకాణదారులు లైసెన్సులు లేకుండా దుకాణాలు నడిపిన రికార్డులను సరైన పద్ధతిలో మెయింటెన్స్ చేయకపోయినా కఠిన చర్యలు తప్పవని వారు తెలిపారు ఇన్వాయిస్ స్టాక్ రిజిస్టర్ను సక్రమంగా నిర్వహించాలని ధరల పట్టిక తెలియజేసేలా షాపు వద్ద అమర్చాలని ఆయన అన్నారు ముఖ్యంగా మిర్చి పట్టి రైతులకు న్యాయమైన న్యాయమైన విత్తనాలు అందించాలని వాటికి విధిగా బిల్లు ఇవ్వాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నకిలీ విత్తనాలు అరికట్టడానికి వ్యవసాయ పోలీస్ శాఖ సమీపంగా ట్రాన్స్ఫోర్ట్ ను ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలని ఆదేశాలు జారీ చేసిందని ఇందులో భాగంగా విత్తన షాపులను గోడంలను అకస్మిక తనిఖీ చేయడం కూడా జరుగుతుందని వారు తెలిపారు రైతులను మోసం చేయటానికి పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించే లేదని వారు తెలిపారు రైతులు కూడా అనుమతులు ఉన్న డీలర్ వద్దనే మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు.

## జాతీయ మానవ హక్కుల సంఘం మహిళా కన్వీనర్ గా చెరుకూరి రాజీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా చైర్మన్ పత్తికొండ శ్రీనివాసులు చేతుల మీద ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ గా చెరుకూరి రాజీ కి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకముతో ఈ పదవి అప్పజెప్పిన అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డి జిల్లా చైర్మన్ పత్తికొండ శ్రీనివాసులు సంఘంలో ఎలాంటి అసంఘటిత చర్యలు జరగకుండా అందరితో కలిసి మెలసి మంచి కన్వీనర్ గా ఉంటూ సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు.

## ప్రాచీన కళలకు ఎప్పుడూ ఆదరణే

- **ఖమ్మం ఏఎంసీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సమాజంలో ప్రాచీన కళలకు ఎప్పుడూ ఆదరణే ఉంటుంది అని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరంలో గల కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో గల ఏసీ హాల్ లో ఖమ్మం నటరాజ నృత్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలో భాగంగా వేసవి కాలం శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం కన్యక పరమేశ్వరి దేవాలయం చైర్మన్ మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పాల్గొని ప్రసంగించారు. నాట్యం అనేది శరీర కదలికలను వ్యక్త పరిచే ఒక కళారూపం అని తెలిపారు. ఇది సంగీతం లయ, కదలికల ద్వారా ఒక కథను చెబుతుంది అని తెలిపారు. ఒక భావాన్ని సృష్టిస్తుంది. నాట్యం వివిధ రకాలైన నృత్యాలు, నృత్తాలు, నాట్యాలను కలిగి ఉంటుంది అని తెలిపారు. ఇవి సాంప్రదాయం, సంస్కృతి, వ్యక్తిగత శైలి ద్వారా వర్గీకరించ బడతాయి అని, నాట్యం రకాలు నృత్యం శరీర కదలికలు ద్వారా భావాలను వ్యక్తీకరించడం, ఇది లయ బద్ధమైన సంగీతం కదలికల ద్వారా భావాలను వ్యక్తం చేస్తుంది అని తెలిపారు. నృత్యం అంటే లయ బద్ధమైన కదలికను కలిగి ఉండటం ఇది నృత్యం కంటే ఎక్కువ సాంకేతికతను కలిగి ఉంటుంది అని చెప్పారు. నాట్యం, నాటకం కథను చెప్పడానికి శరీర కదలికలను ఉపయోగించడం ఇది ఒక నిర్దిష్టమైన కథను చెప్పడానికి భావాన్ని సృష్టించడానికి కదలికలను ఉపయోగిస్తుంది అని హనుమంతరావు వివరించారు. డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదాబాబు మాట్లాడుతూ భారతీయ నాట్యం ఇది దక్షిణ భారతదేశానికి చెందిన శాస్త్రీయ నృత్యం అని తెలిపారు. ఇది సంస్కృతి మతం మోటాలజీ ను ప్రతిబింబిస్తుంది అని చెప్పారు. కూచిపూడి ఇది తెలుగు జాతికి చెందిన శాస్త్రీయ నృత్యం అని తెలిపారు. ఇది లయబద్ధమైన కదలికలు భంగిమల ద్వారా భాషాలను వ్యక్తికరిచడానికి ఉపయోగించ బడుతుంది అని తెలిపారు. అనంతరం అతిథులచే నాట్యం కళా శిక్షణ పొందిన చిన్నారులకు మెమోంటో, షీల్డ్, సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్యానికేతన్ వ్యవస్థాపకులు గురువు ఎస్ మాధవరావు, సీనియర్ జర్నలిస్ట్ మాధవరావు యెగినాటి, ప్రముఖ వైద్యులు శోభా దేవి, అస్టిసెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనకవల్లి, కాంగ్రెస్ జిల్లా నాయకులు రెంటాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన భరత నాట్యం, కటక్, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.



## మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ సమావేశమైన ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి మే31(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం పాల్వంచ టీఎస్ జెన్కోలో సమావేశం అయినారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని సమస్యలు, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు, కార్య చరణ వివిధ అంశాలపై నియోజక వర్గ వారీగా సమావేశం ఏర్పాటు చేసినారు. నియోజకవర్గంలో అభివృద్ధి, కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.

## మందుల కంటే ధ్యానం చాలా శక్తివంతమైనది



**పెనుబల్లి, మే 31 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలంలో పెనుబల్లి ఆయుష్ విభాగం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలలో భాగంగా ఐదవ రోజు శనివారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఉన్నటువంటి పేషెంట్లకు, నర్సులకు, ఆశ వర్కర్లకు, ప్రాణాయామ విశిష్టత గురించి, ధ్యానం యొక్క గొప్పతనాన్ని గురించి, యోగా ఇన్స్ట్రక్టర్లు రామకృష్ణ, శిరీష చాలా చక్కగా వివరించడం జరిగినది. ప్రాణయమం నిత్య సాధన చేయడం వలన ప్రతి మనిషిలో రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు అని, సర్వ రోగాలని కంట్రోల్ చేసుకోవచ్చునని, నిత్యం ధ్యాన సాధన చేయడం వలన ప్రతి మనిషి తనలో ఉన్న బత్తిడిని జయించవచ్చునని, నిత్యం ఆరోగ్యవంతంగా జీవించ వచ్చునని, ధ్యానమే సరళ మార్గమని యోగ మాస్టర్ రామకృష్ణ చాలా చక్కగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయుష్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చెందిన హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కిరణ్, హాస్పిటల్ సిబ్బంది, ఫార్మసిస్ట్ అఖిలా, ఆయుర్వేద ఫార్మసిస్ట్ నారాయణమ్మ, చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల సతీష్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**పెనుబల్లి మే 31 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా ఫోటోవీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మల్లెల సతీష్ కు కడుపు నొప్పి కారణంగా ఇటీవల ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ లో ఆపరేషన్ జరిగినది. శనివారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య స్వయంగా మల్లెల సతీష్ స్వగృహానికి వెళ్లి పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు కోటగిరి సుధాకర్, పసుమర్తి వెంకటేశ్వర రావు, చీపి కృష్ణ, పొట్లపల్లి ప్రసాద్, జిల్లెల్ల వెంకటేశ్వరరావు, కాటిని వెంకటేశ్వరరావు, బెజవాడ కోట స్వామి, పానం నాగేశ్వరావు, గౌస్, గోదా లక్ష్మణరావు, బజ్జోది గోపి, జిలెల్ల నరసింహస్వామి, బెజవాడ వెంకటేశ్వరరావు, దొంతు వెంకటేశ్వరావు, గోదా శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.